# జాతీయస్థాయి పోటీలకు ఎంపికయిన నారాయణ విద్యార్థి

**కర్నూలు విద్య, జూన్ 22, ప్రభాతవార్త:** ఒలంపిక్ డే రన్ 2024 సందర్భంగా స్థానిక కర్నూలు స్టేడియం అసోసియేషన్ మైదానంలో నిర్వహించిన కరాటే పోటీల్లో నారాయణ విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ తెలిపారు. పాఠశాల ఏజిఎం రమేష్‌కుమార్ అదేశాల మేరకు కరాటే పోటీలలో బంగారు పతకం సాధించిన విద్యార్థినికి స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 40 కేజిల అండర్-14 విభాగంలో కరాటే పోటీలలో 7వ తరగతి చదువుతున్న విశ్వేష్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారన్నారు. ఇటీవల రాష్ట్రస్థాయి అసోసియేషన్ మీట్ నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబరిచి జూలై 21న జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో ఎడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# కర్నూలు । నంద్యాల వార్త

23 జూన్, 2024 ఆదివారం పేజీలు 4


# ఒలంపిక్స్ స్ఫూర్తితో పతకాలలో ముందడుగు వేద్దాం

- ఐదుకూడళ్లో ప్రారంభమైన రన్..
- ఒలంపిక్ రన్‌లో 15 మంది విద్యార్థులు
- జిల్లా కలెక్టరు డా.జి.సృజన, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



2లో

**కర్నూలు హాస్పిటల్, జూన్ 22, ప్రభాతవార్త :** ఒలంపిక్ స్ఫూర్తితో పతకాలలో క్రీడాకారులు ముందడుగు వేద్దామని జిల్లా కలెక్టరు డా.సృజన, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌లు అన్నారు.జిల్లా ఒలంపిక్‌సంఘం అధ్వర్యంలో జిల్లా ఒలంపిక్ సంఘం చైర్మన్, మాజీ మంత్రి కెఈ ప్రభాకర్ అధ్యక్షతన కర్నూలు నగరంలో ఘనంగా ఒలంపిక్ రన్ నిర్వహించారు. ఈసందర్భంగా కర్నూలునగరంలోని ఐదు ప్రధాన కూడలిలో రన్ ప్రారంభయయింది. మొదటగా కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో రన్‌ను మాజీ మంత్రి కెఈ ప్రభాకర్, జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి డా.రుద్రారెడ్డి, జిల్లా స్కేటింగ్ సంఘం కార్యదర్శి సునీల్ కుమార్ జాతీయ యోగా సంఘం సభ్యులు శ్రీదర్‌రెడ్డితో పాటు ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు, ఇతర క్రీడా ప్రతినిధులు పాల్గొని రన్నర్ ప్రారంభించారు. రెండవ కేంద్రమైన పాత నగరంలో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ నందు జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షులు రాజశేఖర్, యోగ సంఘం రాష్ట్ర కార్యదర్శి అవినాష్‌శెట్టి, జిల్ల ఉషు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులుతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు, టైక్వాండో సంఘం ప్రతినిధులు పాల్గొని రన్‌ను ప్రారంభించారు.

# సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు కల్పించండి



**నంద్యాల, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలోని సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వస`తులు కల్పించాలని జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు సంబం ధిత హాస్టళ్ల ప్రిన్సిపాల్స్‌ను అదేశించారు. శనివారం ఆయన చాంబర్‌లో నంద్యాల జిల్లాలో ప్రవేశాలు కల్పిస్తున్న సౌకర్యా లపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని సంక్షేమ హాస్టళ్లు గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశాలు కల్పించి విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత హాస్టళ్ల ప్రిన్సిపాల్స్‌ను అదేశించారు. జిల్లాలో 7 అంబేద్కర్ గురుకుల పాఠశాలలు, 6 జ్యోతిరావు పూలే పాఠశాలల్లో సీట్లన్ని భర్తీ అయి మిగిలి వున్న విద్యార్థులను ఎస్టీ హాస్టల్‌లో ప్రవేశానికి సంబంధిత వివరాలను గిరిజన సంక్షేమ అధికారికి సోమవారంలోగ అందజేయాలని కలెక్టరు అదేశించారు. ఎస్సీ హాస్టళ్ళలో 75 శాతం సీట్లు భర్తీ అయా ్యయని డిటిడబ్ల్యుఓ కలెక్టరుకు నివేదించగా గురుకుల సంక్షేమ హాస్టళ్ళల్లో సీట్లు దొరకని విద్యార్థులకు జిల్లాలో ఉన్న 13 ఎస్టీ హాస్టళ్లల్లో ప్రవేశం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. అలాగే 38 సాంఘీక సంక్షేమ హాస్టళ్లు, 34 బిసి వేల్ఫేర్ హాస్టళ్ళల్లో సీట్లు భర్తీ అయిన విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తున్న వసతి సౌకర్యాలపై సంబంధిత అధికారుల నుండి అరాతీస్తు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీట్లు భర్తీ హాస్టళ్ళల్లోని మౌలిక సదుపాయాలపై ఫిర్యాదులు వస్తున నేపథ్యంలో సంబంధిత అంశాలపై ప్రతే ్యక దృష్టి సారించి నార్మ్స్ ప్రకారం సీట్లు భర్తీ అవకాశాలు కల్పించాలని కలెక్టరు అదేశించారు. 46 కేజిబివి రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఇంటర్మీడియట్ సీట్లు మినహా అన్ని భర్తీ అయినట్లు విద్యాశాఖ జిసిడిఓ కలెక్టరుకు నివేదించారు. సంక్షేమ హాస్టళ్ళల్లో ఉత్తీర్ణత శాతంపై కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేస్తు మెరుగైన ఫలితాల సాధనకు సంబంధిత హాస్టల్ ప్రిన్సిపాల్స్ విశేష కృషిచేయాలన్నారు. జిల్లాలోని అన్ని హాస్టళ్లకు పర్యవేక్షణ నిమిత్తం స్పెషల్ అధికారులు, తహాశీల్దార్‌లను పంపుతానని ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెరుగైన రీతిలో హాస్టళ్ళను తీర్చిదిద్దాలని కలెక్టరు అదేశిం చారు. ఆహార పదార్థాల నాణ్యత, భోజనశాల, వంటగదులు, పరిసరాల పరిశుభ్రతపై ప్రతే ్యక దృష్టిపెట్టాలని అధికారులను అదేశించారు. ఈసమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శివప్రసాద్, సాంఘీక సంక్షేమ అధికారి చింతామణి, బిసి వెలే ్ఫర్ అధికారి లక్ష్మీదేవి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, జ్యోతిరావు పూలే పాఠశాల ప్రిన్సిపాల్ ఫ్లోరమ్మ, జీసిడిఓ నాగసువర్చల తదితరులు పాల్గొన్నారు.

## ఉరుకలు..పరుగులు..
# ఎద్దుల గజ్జెల సవ్వడులు..

:-రంకేసిన ఎద్దు..మురిసిన రైతు..
:-ఆహ్లాదకరంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు..



**కోసిగి, జూన్ 22, ప్రభాతవార్త :** సంత్సరం పొడువున పొలం పనుల్లో నిమగ్నమైన రైతులు ఖరీఫ్‌లో వచ్చే ఏరువాక పండుగను ఎంతో ఉత్సాహంతో జరుపుకోవడంతో అటు ఎద్దులు రంకెలు వేసాయి..ఉరుకలు..పరుగుల మధ్య ఎద్దులను పరిగెత్తించారు.. దీంతో వీటిని వీక్షించిన రైతు మురిసిపోయాడు.. కోసిగి మండలంలో రైతులు ఏరువాక పౌర్ణమి వేడుకలను శనివారం ఘనంగా ఆహ్లాదకరంగా నిర్వహించారు. ఉత్సాహంతో రైతులు ఎద్దులను ఊరేగించేందుకు ముందుకు వచ్చారు.. ఈ నేపథ్యంలో ముందుగా గ్రామంలో రైతులు ఎద్దుల బండ్లతో ఊరేగించారు. అలాగే గ్రామ దేవతలకు విశేష పూజలు చేశారు. అంతేకాక ఎద్దులకు స్నానం చేయించి పూజలు చేసి కొమ్ములకు రంగులు వేసి తయారు చేసారు. ఇది ఇలా ఉంటే గ్రామాల్లో పశు సంపద ఏటేటా తగ్గుతుండడంతో ఏరువాక పండుగ కళ తప్పుతోంది. ఏరువాక వచ్చిందంటే రైతులు ఉత్సాహంగాపశువులను అందంగా అలంకరించి ఊరేగింపులు నిర్వహించేవారు. కానీ నేడు గ్రామాల్లో ఎక్కడో ఓ చోట మాత్రమే పశువులు కనిపిస్తున్నాయి..ఈ సందర్భంగా రైతులు ఎక్కువ సంఖ్యలో హాజరై ఎద్దులను ప్రదర్శించారు. అలాగే పలువురు ఎద్దులతో పాటుబండ్లను కూడా అందంగా ముస్తాబు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎద్దులను పరిగెత్తించారు. ఎద్దుల ఊరేగింపు సమయంలో రైతులు సంబరాలు చేసుకున్నారు. ఊరేగింపు సందర్భంగా ఎద్దుల తాడును తెంపారు. దీంతో ఎద్దులు ఉరుకులు,పరుగులు తీసాయి. వాటి వెంబడి యువకులు, రైతులు ఉల్లాసంతో పరిగెత్తి సంబరాలు జరుపుకున్నారు. ఎద్దులు పరిగెత్తి తాడును తెంపె విషయంలో గత రెండు సంవత్సరాలుగా తమ్మనిగేని రైతు కుటుంబానికి చెందిన ఎద్దులే ముందుకు వచ్చి గెలుపొందుతున్నాయి..

**ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు:-** ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులు ఎద్దులకు స్నానం చేయించి పూజలు చేసారు. సాయంత్రం గ్రామాలలోని ప్రధాన వీధులగుండా ఊరేగించారు. అంతకు ముందు స్థానిక రేణుకా యల్లమాంబ దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు.ఈ సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ఐ సతీష్‌కుమార్ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసారు..

## డిపార్టుమెంట్ విచారణ చేసిన
# ఫైల్ మాయమా ?



2లో

**నంద్యాల విద్య, జూన్ 22, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయుల జీవితాలతో చెలగాటం అడుతున్నారని డిపార్టుమెంటల్‌గా విచారణ చేసి జరిపిన ఫైల్ కనబడటం లేదంటూ అధికారులు పేర్కొనడంపై విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మౌలాలి, అజామ్ బేగ్‌లు పేర్కొన్నారు. శనివారం ఎస్టీయు భవన్‌లో రాష్ట్ర సాంకేతిక కమిటీ కన్వీనర్ గిరిబోయిన నాగేంద్రకుమార్ అధ్వర్యంలో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2020 సంవత ్సరంలో నంద్యాల జిల్లా పరిధిలోని కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి పరీక్ష కేంద్రం నందు మాల్‌ప్రాక్టిస్ జరిగినందన్న అరోపణపై ఉపాధ్యాయులను రిమాండ్‌కు పంపి ససె ్పండ్ చేశారు. డిపార్టుమెంట్ విచారణ రిపోర్టు అధారంగా తిరిగి వారిని విధుల్లోకి తీసుకున్నారు. 2024 మార్చిలో కోర్టు వారిని నిర్దోషులని తీర్పు ఇచ్చింది. తీర్పు అధారంగా వారి ససె ్పన్షన్ కాలాన్ని రెగ్యులర్ చేస్తు వారికి రావాల్సిన జీతభత్యాలను జిల్లా విద్యాశాఖాధికారికి ధరఖాస్తు చేసుకున్నారు.

# నల్లమల అటవీ ప్రాంతంలో ట్రైనింగ్ ఐఏయస్‌ల బృందం

ట్రైనింగ్ ఐఎయస్‌లకు పవర్ పాయింట్‌ను వివరిస్తున్న కలెక్టరు ,జేసిలు

**నంద్యాల, జూన్ 22,ప్రభాతవార్తప్రతినిధి :** 2023 బ్యాంచ్‌కు చెందిన ట్రైనింగ్ ఐఏయస్ లబృందమె బైర్లూటి నల్లమల్ల అటవీ ప్రాంతంలో పర్యటించింది. శనివారము ఎపి దర్శన్ ప్రోగ్రామ్ కింద నాగార్జు నసాగరు,శ్రీశైలం-పులుల అభయారణ్యంపై ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసెందుకు ట్రైనింగ్ ఐఏయస్‌ల బృందము అదికారులైన సిహెచ్ కళ్యాణి, .మివంశీ, యస్:జగన్నాద్ ,వినూత్న బావన,శుభం నోకల అదితరులు బైర్లూటి నల్లమల్ల అడవుల్లో పర్యటించి ప్రాజెక్టు రిపోర్టుకు అవసరమైన వివరాలను సేకరించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టరు డాక్టరు కె?శ్రీనివాసులు జాయింట కలెక్టరు టి.రాహుల్‌కుమారరెడ్డిలు ట్రైనింగ్ ఐఏయస్‌ల బృందాన్ని కలిసి జిల్లా అడ్మినిస్టేషన్ నైజర్గిక స్వరూపవము అటవీ విస్తీరనము తదితరత అంశాలపై వివరించారు.ఐటిడిఏ ప్రాజెక్టు అదికారి రవీంద్రనాదరెడ్డి చెంచుగూడుంలలో నివశిస్తున్న గిరిజనుల జీవన విదానము అటవీ ఉత్పత్తులపై పవర్ పాయింట్ ప్రజెంటేషప్ ద్వారా వివరించారు. ట్రైనింగ్ ఐఏయస్‌ల బృందానికి కలెక్టరు జాయింట్ కలెక్టర్లు గుర్తుగా నంది విగ్రహాన్ని జ్ఞాపికలను అంద చేశారు. అనంతరము చెంచులగూడెంలలో నివశిస్తున్న గిరిజునులతో ట్రైనింగట ఐఏయస్‌ల బృందము అదికారులు ముచ్చటించి ప్రాజెక్టు రిపోర్టుకు అవసరమైన వివరానలు సేకరించారు.





# వైసీపీ పార్టీకి జలక్ ఇవ్వనున్న కొద్దిమంది కౌన్సిలర్లు

## -చైర్మన్ పదవికి కూడ గండం పొంచి వుందా?....




**నంద్యాల విద్య, జూన్ 22, ప్రభాతవార్త:** ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయాల్లో పెనుమార్పులు సంభవిసు_్తన్నాయి. ఇప్పటికే వైసీపీ పార్టీకి తొత్తులుగా వ్యవహారించిన అధికారుల వివరాలను సేకరించారు. వారిని ఎప్పటికైనా బదిలీ చేసి ఇతర స్థానాలకు పంపేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లాలోని పలు మున్సిపాలిటి కార్యాలయాల్లో కూడ కౌన్సిలర్లు గోడదూకే పరిస్థితి నెలకొంది. ఆళ్లగడ్డ మున్సిపాలిటిలో ఇప్పటికే వైసీపీ కౌన్సిలర్లు టిడిపి పార్టీలో చేరారు. ఇక మిగిలింది చైర్మన్ స్థానాన్ని టిడిపి పార్టీ దక్కించుకోవడమే. జిల్లా కేంద్రం నంద్యాల మున్సిపాలిటి పరిధిలో కూడ 42 మంది కౌన్సిలర్లు ఉన్నారు. గతంలో టిడిపి అధికారంలోకి రాకముందు కేవలం 4 కౌన్సిలర్లు మాత్రమే ఆ పార్టీకి ఉన్నారు. ఇండిపెండెంట్ కౌన్సిలరు కూడ టిడిపిలో చేరడంతో ఆ పార్టీ కౌన్సిలర్లు సంఖ్య 5 మందికి పెరిగింది. మిగిలిన కౌన్సిలర్లను కూడ టిడిపి పార్టీలోకి లాగేందుకు రహాస్యంగా కౌన్సిలర్లతో మంతనా లు జరుపుతున్నట్లు సమాచారం అందుతుంది. గత 20 సంవత ్సరాలుగా మున్సిపాలిటి శిల్పా కుటుంబం చేతిలో ఉండడం విశేషం. ప్రసు_త చైర్మన్‌తో సహా 37 మంది కౌన్సిలర్లు వైసీపీ పార్టీ నుంచే గెలుపొందారు. అయితే అధికార మార్పిడి జరగడంతో చాల మంది కౌన్సిలర్ల చూపు టిడిపిపై ఉందని వారితో రహాస్య సమాలోచనలు జరుపుతున్నట్లు టిడిపి వర్గాలు పేర్కొంటున్నాయి. నిబంధనల ప్రకారం మున్సిపల్ చైర్మన్‌ను మార్చాలంటే 2 సంత ్సరాల అనంతరమే అవిశాస్వ తీర్మాణం పెట్టాల్సి ఉంటుంది. అవిశ్వాస తీర్మాణం పెట్టాలంటే టిడిపికి తగినంత మంది కౌన్సిలర్లు లేరు దీనిపై ప్రత్యేకంగా ప్రణాళికను రూపొందించుకున ్నట్లు తెలుసో_ంది. గతంలో ఉన్న మున్సిపల్ కమిషనరుకు చైర్మన్‌కు మధ్య రెండు మూడు సార్లు పొరపొచ్చలు వచ్చిన సంఘటనలు ఉన్నాయి. చైర్మన్‌ను కమిషనరు లెక్కపెట్టడం లేదని పలు ముస్లీం సంఘాలు మాజీ ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన సంఘటనలు ఉన్నాయి. ఏది ఏమైనప్పటికి రాబోయే రెండు మూడు నెలల్లో మున్సిపాలిటిలో పలు మార్పులు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. మున్సిపల్ చైర్మన్‌గా కూడ ముస్లీంకు చెందిన మహిళా వ్యక్తినే రంగంలోకి దించేందుకు టిడిపి అధినాయకులు ప్రణాళికలు సిద్ధం చేశారు రాబోయే రోజుల్లో మున్సిపాలిటి ప్రక్షాళన చేసేందుకు టిడిపి రంగం సిద్ధం చేసో_ంది. మున్సిపాలిటిలో బీనామి ఉద్యోగులున్నారన్న ఆరోపణలు అధికంగా ఉన్నాయి.

# డయేరియా వ్యాధి ప్రబలకుండా పకడ్బంది చర్యలు చేపట్టండి

- వేడిచేసి చల్లార్చిన నీరే త్రాగాలి
- ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ తరచూ నీటి పరీక్షలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టరు డా.జి.సృజన



2లో

**కర్నూలు, జూన్ 22, ప్రభాతవార్త:** డయేరియా వా ్యధి ప్రబలకుండా పకడ్బంది చర్యలు చేపట్టాలని, అందులో ముఖ్యంగా త్రాగేనీరు వేడిచేసుకొని చల్లారిన తరువాత త్రాగేలా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టరు డా.జి.సృజన సంబంధిత అధికారులకు అదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో డయేరియా నివారణలో ( స్టాప్ డయేరియా క్యాంపెయిన్)భాగంగా వైద్యాధికారులు, సబంధిత శాఖాధికారులతో జిల్లాస్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు డయేరియాకు సంబంధించిన ఎటువంటి కేసులు నమోదు కానప్పటికి మే మొదటి వారం నుంచి వర్షాలుపడుతున్నందున వర్షాల వల్ల డయేరియా, డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. డయేరియా వ్యాప్తి చెందినప్పుడు మాత్రమే వైద్యసిబ్బంది వైద్య సహాయం చేసే అవకాశం ఉంటుందని అలా కాకుండా డయేరియాను ప్రబలకుండా ఉండేందుకు ముందుగా మున్సిపల్, డిపిఓ, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు కలిసి కట్టుగా కృషిచేస్తు ముఖ్యంగా ఆర్‌డబ్ల్యు ఎస్ వారు వాటర్ సోర్సెస్‌పై దృష్టిసారించడంతో పాటు ఎప్పటికప్పుడు నీటి నమూనాలను పరీక్షలకు పంపుతూ ఉండాలన్నారు. డయేరియాపై పూర్తిస్థాయి అవగాహన ప్రజలకు కల్పించాలన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు వేడిచేసి చల్లారిన తరువాత త్రాగమని చెప్పడంతో పాటు భోజనం చేసే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని విద్యార్థులకు, చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రానికివచ్చే తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్, జింక్ టాబ్లెట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. తాగునీరు నమూనాల పరీక్షశాతం పెంచడంతో పాటు నీటిని క్లోరినేషన్ డ్రైవ్‌ను కూడ ఈవారంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈని కలెక్టరు అదేశించారు. సామాజిక సంఘటనలైన జాతరలు, ఉత్సవాలు, పెళ్లిల్లో కూడ శుభ్రమైన తాగునీరు, భోజనం తీసుకునేలా ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, పంచాయితీ సెక్రెటరీలు తనిఖీలు చేసేలా అదేశాలుజారీచేయాలని డిపిఓను కలెక్టరు అదేశించారు.




# డయేరియా వ్యాధి ప్రబలకుండా పకడ్బంది చర్యలు చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి)ది
ప్రతి మండలంలోని కూడ డయేరియా నివారణకు గాను సంబంధిత శాఖల సిబ్బందిని నియమించి జిల్లాస్థాయిలో స్టీరింగ్ కమిటీఅ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వారికి వివరించి సదరు ఆదేశాలు/నిర్ణయాలను కూడ మండలస్థాయి సమావేశాల్లో వివరించాలన్నారు. హోటల్స్, దాబాల్లో కూడ శుభ్రమైన తాగునీరు భోజనం అందించేలా యాజమాన్యాలకు అవగాహన కల్పించాలన్నారు. డయేరియా వ్యాప్తిచెందకుండా పూర్తిస్తాయిలో అధికారులు కృషిచేయాలన్నారు. అదేవిధంగా డెంగ్యూ వ్యాధిని నివారణకు కూడ చర్యలు తీసుకోవడంతో పాటు సదరు దోమలు శుద్ధమైన నీరులోనే ఉంటాయని వాటి నివారణకు మంచినీటిపై ఎప్పుడు మూతలు ఉంచుకోవడంతో పాటు ఇంటి పరిసరాల్లో నీరు ఎక్కడా నిల్వకుండా సచివాలయ సిబ్బంది పరిశీలించి సంబంధిత సిబ్బందితో శుభ్రం చేయించి పరిశుభ్రంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డిఎంహెచ్ఓ ప్రవీణ్‌కుమార్, నగర పాలక సంస్థ అదనపు కమిషనరు రామలింగేశ్వర్, అదనపు డిఎంహెచ్ఓ భాస్కర్, డిఈఓ శ్యామూల్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వర్‌రావు, ఐసిడిఎస్/బిసి సంక్షేమ అధికారి పిడి వెంకటలక్ష్మీ, డిపిఓ నాగరాజు నాయుడు, మలేరియా అధికారి నూకరాజు, డిసిహెచ్ఎస్ మాధవి, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ భాస్కర్‌రెడ్డి, డెమో ప్రమీలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

దేవనకొండ,జూన్ 22,ప్రభాతవార్త



మండల పరిధిలోని అలారుదిన్నె గ్రామంలో విద్యార్థినీ,విద్యార్థులకు స్కూల్ బ్యాగులను టిడిపి సీనియర్ నాయకులు,మాజీ ఎంపిటిసి రామారావునాయుడు,టిడిపి సీనియర్ నాయ కులు మల్లయ్య,టిడిపి యూత్ నాయకులు విజ య్‌గౌడ్‌ల చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు టిడిపి ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీత వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి నరసింహులు,కుమార్,రాఘవేంద్ర,రామచంద్ర, నాగరాజు,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాగుకు శ్రీకారం ఏరువాక పున్నమి



**ఆలూరు,జూన్ 22,ప్రభాతవార్త :** సాగుకు శ్రీకారం ఏరువాక పున్నమి అని సిపిఐ మండల కార్యదర్శి పి రామాంజనేయులు అన్నారు. సిపిఐ,ఏపి రైతుసంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో వృషభాలకు పూజ చేసి సాగు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ ఏరువాక సాగరు అన్నో చిన్నన్న..నీ కష్టమంతా తీరునురో అన్నో చిన్నన్నా..అంటూ వ్యవసాయానికి ఏరువాక పున్నమికి ఉన్న ప్రాధాన్యతను ఒక కవి ఏనాడో వివరించారన్నారు. రైతాంగ వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టి ఆనంద డోలికలు తెలియాడే ఒక మహోత్సవం,ఏరువాక పూర్వకాలం నుంచి మన వ్యవసాయ రుతువులు నక్షత్రాలు ఆధారంగా జరిగే ఏరువాక పౌర్ణమి రోజు రైతులు అరకులు కట్టి పనులు ప్రారంభిస్తారన్నారు. వర్షంలో తొలకరి జల్లులు ఆగనంతో మన రైతులు ఆనందోత్సవాల మధ్య పొలం దున్ని వ్యవసాయ పనులు తొలిసారిగా ప్రారంభించే ప్రక్రియ ఈ ఏరువాక పౌర్ణమి అని ఆ రోజు రైతులు తమ పశువులను,వ్యవసాయ పనిముట్లు అలంకరించి నవధాన్యాలు,విత్తనాలు తమ భూముల్లో మంచి పంటలు పండాలని ప్రార్థిస్తారన్నారు. భూమితో పాటు పశువులు, వ్యవసాయ పనిముట్లకు పూజలు నిర్వహిస్తారని,తమ పొలాల్లో ఎద్దులతో నాగలి కట్టి దుక్కి దున్నటాన్ని ఏరువాక అంటారన్నారు. ఏరువాక అంటే ఎద్దులను అరక కట్టి దున్నడానికి ఆరంభించడం అని పెద్దలు చెబుతారన్నారు. ఏరువాక పున్నమి రైతులకు సంబంధించి ప్రాధాన్యతను కలిగిన పండుగ అని ప్రాచీన కాలం నుంచి భావిస్తున్నారన్నారు. ప్రకృతిని పూజించే పండుగగా గ్రామీణ ప్రజలు ఏరువాకకు ప్రత్యేకమిస్తారని తొలకరి జల్లులు ఆసన్నమవుగా పొలాలను దుక్కి సిద్ధం చేసుకుని సేద్యం మొదలుపెట్టే ఉత్సవాన్ని ఏరువాక పౌర్ణమి ప్రత్యేకమన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్న వ్యవసాయ పరిస్థితుల్లో రైతాంగాన్ని కవులు,రైతులు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చేతివృత్తులను ప్రోత్సహించాలని ఏరువాక మహోత్సవంలో రైతాంగాన్ని భాగస్వాములు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రత్యేక శ్రద్ధతో ఏరువాక మహోత్సవాన్ని నిర్వహించాలన్నారు. గ్రామీణ రైతాంగాన్ని వ్యవసాయంలో నిలబెట్టేందుకు సాంప్రదాయ వ్యవసాయం కొనసాగాలని రైతులకు ఎద్దులు,ఎద్దుల బండ్లు,ఇతర పనిముట్లు 50శాతం సబ్సీడీపై అందించాలన్నారు. కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన సబ్సీడీ పథకాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల సహాయ కార్యదర్శి పులి రంగన్న,ఏఐటియుసి తాలుక అధ్యక్షుడు శివశేఖర్,నాగరాజు,బండయ్య,రాముడు, శీనా,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బాబుకు నివాళులర్పించిన జైభీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు



**ఆదోని రూరల్,జూన్ 22,ప్రభాతవార్త ;** చిప్పగిరి మండలం నగరడోన గ్రామానికి చెందిన దళిత బాబు మొన్న రోడ్డు ప్రమాదానికి గురై మరణించడంతో శనివారం జైభీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చిక్కం జానయ్య మాదిగ ఆదోని ఏరియా ఆసుపత్రి నందు దళిత బాబు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర భ్ంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత,గిరిజనులు జైభీమ్ ఎమ్మార్పీఎస్ సంఘాన్ని నమ్ముకుని ఉంటే వారికి ఏ కష్టం వచ్చినా ముందుండి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ చిట్యాల రంగస్వామి,రాష్ట్ర సలహాదారుడు అంజినయ్య,జిల్లా కన్వినర్ గంధాలం మణికుమార్,ఆదోని మండల అధ్యక్షుడు గుమ్మల రాజేంద్ర,కపటి గ్రామ నాయకులు గుమ్మల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపిక్స్ స్ఫూర్తితో పతకాలలో ముందడుగు వేద్దాం

**(మొదటి పేజీ తరువాయి)** మూడవ కేంద్రమైన బిర్లా గేటు వద్ద ఉన్న ఖానా ఖజాన నుంచి జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి జి శ్రీనివాసులుతో పాటు వ్యాయామ ఉపాద్యాయులు క్రీడా సంఘాలప్రతినిధులు పాల్గొని ప్రారంభించారు. నాల్గవ కేంద్రమైన ఏపీఎస్పీ బెటాలియన్ నందు అసిస్టెంట్‌కమాండెంట్ ప్రారంభించారు. ఐదవ కూడలి అయిన చెన్నమ్మ సర్కిల్ వద్ద సెట్కూర్ సిఈఓ రమణ, కల్లూరు మండల విద్యాశాఖాధికారి శ్రీనివసులు, రాష్ట్ర యోగం సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్‌రెడ్డి, ప్రైవేట్‌స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు వాసుదేవయ్య, వాసు, ఈశ్వర్, ప్రసాద్‌లు హాజరయి ప్రారంభించారు. అనంతరం పరుగు రాజుగారికి చేరుకుంది. అక్కడి నుండి ఆర్ఎస్‌రోడ్డు ఎస్వీ కాంప్లెక్స్ మీదుగా కర్నూలు అవుట్‌డోర్ స్టేడియం చేరుకుంది. అవుట్‌డోర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన బహుమతల ప్రధాన కార్యక్రమానికి జిల్లా కలెక్టరు డా.సృజన, ఎస్పీ కృష్ణకాంత్, సెట్కూరు సిఈఓ రమణ, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, మాజీ మంత్రి కెఈ ప్రభాకర్, డా.సుధాకర్‌రావు, క్రీడాయి సంస్థ ప్రతినిధులు సాయిరామిరెడ్డి, బ్రిజేష్ సింగ్, గ్రీన్‌కో సంస ్థ ప్రతినిధులు శ్రీనివాస్‌నాయుడు, డా.రవి, విద్యావేత్త కెవి సుబ్బారెడ్డి, కెఈ రుద్రగౌడ్, గంగధర్ గౌడ్, సుధాకర్ గౌడ్‌లు హాజరయ్యారు. ఈసందర భ్ంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు జిల్లా ఒలంపిక్ చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు. మాజీ మంత్రి కెఈ ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక స్టేడియాలను నిర్మించి క్రీడారంగానికి పెద్దపీట వేశారని గుర్తుచేశారు. జిల్లా కలెక్టరు చొరవతో జిల్లాలో క్రీడాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి జోషఫ్ లక్ష్మయ్య, జిల్లా ఒలంపిక్ సంఘం ప్రతినిధులు సునీల్‌కుమార్ రుద్రారెడ్డి, అవినాష్‌శెట్టి, ఈశ్వర్‌నాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

## డిపార్టుమెంట్ విచారణ చేసిన ఫైల్ మాయమా ?

**(మొదటి పేజీ తరువాయి)** స్పందించిన డిఈఓ అర్హతగల సెలవు మంజూరు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారికి పంపి నెలరోజులు పూర్తి అయింది. కర్నూలు డిఈఓ అధికారులు డిపార్టుమెంటల్ విచారణ ఫైల్ మాదగ్గర లేదంటూ వివిధ కారణాలతో ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తు వస్తున్నారు. ఉద్యోగసంఘాలు ఎన్నిసార్లు ప్రాతినిద్యం చేసినప్పటికి కరూ ్నలు డిఈఓ స్పందించడం లేదనా ్నరు. ఉపాధ్యాయులు చేయని తప్పుకు మానసికంగా, శారీరకంగా ఎన్నో శిక్షలు అనుభవించారని ఈసమస్యను పరిష్కరించకపోతే కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సహాధ్యక్షులు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు సుబ్బరాయుడు, జయప్రకాష్, సుబ్బరాయుడుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## క్రిష్ణగిరి యస్.ఐగా ఖాజావలీ



**క్రిష్ణగిరి,జూన్22,ప్రభాతవార్త :** క్రిష్ణగిరి యస్.ఐగా ఖాజావలీ శనివారం రోజు భాధ్యతలు స్వీకరించారు.ఈయన కర్నూలు స్పెషల్ బ్రాంచీ నుంచి బదిలిపై క్రిష్ణగిరికి వచ్చారు.ఈయన మాట్లాడుతూ మండలంలోని సమస్మాకతత గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు.గ్రామాల్లో ఏచిన్నపాటి సం ఘటన జరిగిన తమ దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలు మ ట్కా,పేకాట,మద్యం వంటి వాటిపై ప్రత్యేక నిఘా పెడతామన్నారు.

## ఫిజియోథెరపి గురించి శిక్షణ కార్యక్రమం



**చాగలమర్రి ,జూన్ 22, ప్రభాతవార్త:** స్థానిక పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో, బాలికల ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శనివారం ఫిజియోథెరపి గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపి వైద్యులు రమేష్, మహేష్‌లు మాట్లాడుతూ మెడ, మోకాలి, నడుం నొప్పులు రాకుండా ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి, సెల్‌ఫోన్ ఎక్కువగా ఉపయోగించడం వల్ల కలిగే దుష్ఫలితాలు ఎలాంటి ఉంటాయి, టెలిఫోన్ రేడియేషన్ బారినపడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలాంటి ఆహారం, తాగునీరు అనే విషయాలను డాక్టర్లు వివరంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు అనురాధ, న్యాంతుల్లా, ప్రధానోపాధ్యాయులు కోటయ్య, విజయలక్ష్మి, పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## మలేరియా పై అప్రమత్తంగా ఉండాలి



**చాగలమర్రి ,జూన్ 22, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, మెదడువాపు పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెల్త్ సూపర్‌వైజర్ రామలింగారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో సీజనల్ వ్యాధుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించి మలేరియా వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా ఈ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఈ వ్యాధుల పై తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సీజన్‌లో దోమలు కుట్టకుండా ఇళ్ల పరిసర ప్రాంతాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, చెత్త లాంటి వాటిని దూర ప్రాంతాల్లో వేయాలని, ప్రతిఒక్కరు దోమ తెరలు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శుద్దమైన తాగునీటిని అందించడమే ధ్యేయం



**దేవనకొండ,జూన్ 22,ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించడమే తమ ధ్యేయమని ఈఓపిఆర్ అండ్ ఆర్‌డి సూర్యనారాయణ అన్నారు. శనివారం ఈఓపిఆర్ అండ్ ఆర్‌డి సూర్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలోని చెల్లెలచెలిమిల,కుంకనూరు,కరిడికొండ,దేవనకొండ గ్రామాల్లో తాగునీటి ట్యాంకులను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై గ్రామాల్లోని ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించేందుకు మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయడం జరిగిందన్నారు. గ్రామాల ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

## నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయండి

:- మంత్రి,ఎమ్మెల్యేను కలిసిన తెలుగు యువత
రాష్ట్ర అధికార ప్రతినిధి,నలకదొడ్డి మాజీ సర్పంచ్ బత్తిన లోకనాథ్



**పత్తికొండ,జూన్ 22,ప్రభాతవార్త :** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజీ భరత్ పత్తికొండ నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ,నలకదొడ్డి మాజీ సర్పంచ్ బత్తిన లోకనాథ్ కోరారు. శనివారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజీ భరత్,పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబులను బత్తిన లోకనాథ్ విజయవాడలోని మంత్రి కార్యాల యంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన పత్తికొండ నియోజక వర్గంలో చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి ఇక్కడ యువతకు ఉపాధి కల్పించాలని మంత్రి టిజీ భరత్‌ను కోరినట్లు తెలిపారు. వీరితో పాటు కర్నూలు జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,టిడిపి నాయకులు వున్నారు.

## ప్రజల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి అయ్యన్న పాత్రుడు

:- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ



**ఆదోని,జూన్ 22,ప్రభాతవార్త :** ప్రజల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి అయ్యన్న పాత్రుడు అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ అయ్యన్న పాత్రుడు అంటే అందరి పాత్రుడని అన్నారు. ప్రజల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి అయ్యన్న పాత్రుడని కొనియాడారు. 25ఏళ్ల వయసులో మంత్రిగా ఎన్నికయ్యారన్నారు. 16ఏళ్లు మంత్రిగా పనిచేసిన అనుభవం అయ్యన్న పాత్రుడికి ఉందన్నారు. ఒకే పార్టీ..ఒకే జెండా..ప్రజల అజెండాగా..ముందుకెళ్లిన నాయకుడు అయ్యన్న పాత్రుడని పేర్కొన్నారు. అయ్యన్న పాత్రుడిపై గత వైసిపి ప్రభుత్వం కక్ష్యకట్టిందని కృష్ణమ్మ తెలిపారు.

## కల్లుబావిలో ఘనంగా ఏరువాక పౌర్ణమి

**ఆదోని,జూన్ 22,ప్రభాతవార్త :** పట్టణంలోని కల్లుబావి ఏరియాలో రైతుసంఘం జిల్లా నాయకులు లక్ష్మిరెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు,రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎల్లప్ప ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి ఘనంగా నిర్వహించారు. రైతు నేస్తం ఎద్దులకు రంగులు చిత్రీకరించి ఏరువాక కార్యక్రమంలో పరుగు పందెం నిర్వహించారు. కార్యక్రమానికి వీక్షించేందుకు గ్రామంలో ఉన్న ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. కల్లుబావి సిపిఐ శాఖ కార్యదర్శి నరసింహులు,రైతు భీమన్న,గ్రామ రైతులు,పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## మానవ జీవితం సవ్యంగా జరగాలంటే యోగాసనాలు పాటించాలి



**దేవనకొండ,జూన్ 22,ప్రభాతవార్త :** మానవ జీవితం సవ్యంగా జరగాలంటే ప్రతిఒక్కరు యోగాసనాలు పాటించాలని జిల్లా యోగా ప్రముఖులు అనురాధ అన్నారు. శనివారం మండల కేంద్రమైన దేవనకొండలో ఎఫ్‌ఆర్ హైస్కూల్ నందు యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలికలకు యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దినచర్యలో భాగంగా మనందరం యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని ఆరోగ్యమే మహాభాగ్యమని ఆమె అన్నారు. ప్రతిరోజు మనమందరం యోగా చేయాలని ఆమె చెప్పారు. ఆహారాన్ని మితంగా తీసుకోవాలని,మిత నిద్ర చేయాలని,బ్రాహ్మి సమయంలో ధ్యానం,యోగము పాటించడం వల్ల మన సమస్యలకు పరిష్కార మార్గం కూడా తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కె శంకరమ్మ,సనాతన ధర్మ కార్యకర్తలు మల్లికార్జునరెడ్డి,శ్రీనివాసులు,గోవిందరాజుల స్వామి,ఎఫ్‌ఆర్ హైస్కూల్ కరస్పాండెంట్ రఘునాథ్,రిటైర్డ్ హెచ్‌ఎం ఉచ్చీరప్ప,ధనుంజయులు,శ్రావణి,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి సారించండి



**కొత్తపల్లి,జూన్22,ప్రభాతవార్త :** మండలంలో అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి సారించి నీటి నుంచి సంక్రమించే వ్యాదుల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ జవహర్ బాబు సూచించారు. ఆయన శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు.గ్రామాలలో మురుగు నీరు లేకుండా చూసుకొవడం డ్రైనేజీలలో వేసిన పైపులైన్‌లను తీసివేయడం,కొత్త పైపులెన్ లను వేయడానికి అవసరమైన చర్యలు తీసుకొవాలసిన ప్రతిపాదనలు పంపాలని చెప్పారు.నీటినుంచి ఎటువంటి వ్యాదులు రాకుండా 15 రోజులకు ఒకసారి తప్పనిసరిగా నీ ట ి ట ్ర ్య ం క ్‌ ు ల న ు శుభ్రంచేయాలన్నారు.గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్,గ్యాస్ ఫ్లోరినేషన్ చేయాలని వివరించారు.గ్రామాలలో ఈ పనులన్నింటిని పంచాయతీ కార్యదర్శులు,ఇంజనీర్ అసిస్టెంట్‌లు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించాలని,గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

## త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిసారించాలి



**పాములపాడు, జూన్ 22, ప్రభాతవార్త:** త్రాగునీటి సరఫరాపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టిసారించాని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు స్వాములు డిమాండ్ చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏఓ కరుణసాగర్‌కు త్రాగునీటి సరఫరాపై వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో తక్షణమే త్రాగునీటి ట్యాంకులను శుభ్రం చేసి నీటి సరఫరా చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు 13, 14 ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం చేయకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు రాజన్న, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సాగుకు సన్నద్ధం కావాలి

### - జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ



**ఆళ్లగడ్డ, జూన్ 22, ప్రభాతవార్త:** ఆర్బీకేల ఇంచార్జీలు అయిన వి ఎ ఎస్, వి హెచ్ ఎస్, ఎం పి ఈ ఓస్, ఎ ఈ ఒ స్‌లు ఎల్లవేళల రైతులకు అందుబాటులో ఉంటూ ఖరీఫ్‌కు సన్నద్ధం కావాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలిపారు. శనివారం ఆళ్లగడ్డ, చాగలమర్రి, మండలాల్లోని ఆర్బీకేల ఇంచార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల లభ్యత విత్తనాలు అందుబాటులో ఉంచుకోవాలని, అదేశించారు. అలాగే రైతులకు అందుబాటులో ఉంటూ క్షేత్ర పదర్శనలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ ఏడిఎ నాగేంద్ర ప్రసాద్, ఆళ్లగడ్డ, చాగలమర్రి వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక



**పాములపాడు, జూన్ 22, ప్రభాతవార్త:** నేషనల్ మెరిట్ కమ్ మీన్స్ స్కాలర్‌షిఫ్‌కు పాములపాడు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికవడం అభినందనీయమని ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర అన్నారు. శనివారం స్థానిక మోడల్ స్కూల్ అవరణలో నేషనల్ మెరిట్ స్కాలర్‌షిఫ్‌కు ఎంపికైన విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు ఎంపిక కావడం శుభపరిణామని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులు పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని అకాంక్షించారు. విద్యార్థుల ఎంపికకను కృషిచేసిన అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సాయికృష్ణ, మధు, నాగమల్లయ్య, వత్సల, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

### - రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం



**బేతంచెర్ల ,జూన్ 22, ప్రభాతవార్త:** రైతులకు అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఖరీఫ్ సీజన్ పంట సాగుచేసుకునే ముందు నిర్వహించుకునే ఏరువాక పౌర్ణమి పర్వదినాన్ని శనివారం మండలంలోని రైతులు వారి వారి వృషభరాజములను అత్యంత సుందరంగా అలంకరించి ఉత్స వాలు నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని అంబాపురం గ్రామంలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి వేడుకలను రైతులు, మహిళలతో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ శ్రీనివాసుల యాదవ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అత్యంత సుందరంగా అలంకరించిన వృషభరాజములతో రైతులు సాగును ప్రారంభించుకున్నారు. ఏరువాక పౌర్ణమిని గురించి పలు విషయాలను రైతులు ముచ్చటించుకున్నారు. సర్పంచ్ శ్రీనివాసుల యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని రైతుల కోసం ఎల్లవేళలా పనిచేస్తుందన్నారు. ప్రతి రైతు ఏరువాక పౌర్ణమి రోజున ఉన్నట్లుగానే ఏడాది పాటు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాంమోహన్, మండల వ్యవసాయాధికారి కిరణ్ కుమార్, కిష్టన్న, వెంకటసుబ్బయ్య, శీనన్న, రహంతుల్లా, చంద్రశేఖర్ యాదవ్, శివగంగమ్మ, శివకృష్ణ, సుబ్బరాయుడు, తిమ్మరాజు, మహిళా రైతులు రాజ్యలక్ష్మి, సుబ్బమ్మ, లలిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంట సాగు పై రైతులకు అవగాహన సదస్సు



**సిబెళగల్ ,జూన్ 22, ప్రభాతవార్త:** పత్తి పంట సాగు పై మండలంలోని రైతులకు మండల వ్యవసాయాధికారి జి.మల్లేష్ కుమార్ అధ్యక్షతన మండల వ్యవసాయాధికారి కార్యాలయం నందు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీపీఎం శ్రీలత, కర్నూలు ఏడీఏ ఎన్.సాలురెడ్డి, ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలు డాక్టర్ డి.కళ్యాణి(సస్యవిజ్ఞానం), కె.మోహన్ విష్ణువర్ధన్(బ్రీడింగ్), డాక్టర్ ఎం.శివరామకృష్ణ(కీటకశాస్త్రవేత్త) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులకు పత్తి పంట సాగు గురించి, సస్యరక్షణ పద్ధతులు, మెళకువలు ఎలా పాటించాలి తదితర అంశాల పై అవగాహన కల్పించారు. అలాగే పత్తి పంటను అధిక సాంద్రత పద్ధతిలో ఎలా సాగు చేయాలని, పంటను 90 ఇంటు 15 పద్ధతిలో విత్తుకోవాలని సూచించారు. అలాగే చింతమానుపల్లె గ్రామ రైతు రంగన్నకు పత్తి విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు, ఏఈవో, ఎంపీఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌పై టిడిపి నాయకులు దాడికియత్నం



**నంద్యాల క్రైం, జూన్ 22, ప్రభాతవార్త:** మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, ఆమె భర్తపై కొందరు టిడిపి నాయకులు దాడియత్నానికి పాల్పడ్డారు. నంద్యాల మున్సిపల్ పరిధిలోని 29వ వార్డు షాదిక్ నగర్‌లో మున్సిపల్ చైర్మన్‌పై దాడిచేసే యత్నంపై మహిళా ప్రథమ పౌరురాలు కన్నీరుమున్నీరుగా విలపించారు. 29వ వార్డు షాధిక్‌నగర్‌లోని సచివాలయంలో రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఫోటోలు పెట్టాలంటూ టిడిపి నాయకులు రాద్ధాంతం చేశారు. ముస్లీం అని చూడకుండా దుర్భాషలాడుతూ దాడికియత్నించడం ఏమిటని ముస్లీం మైనార్టీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు చేయాల్సిన పనికూడ టిడిపి నాయకులు రాక్షసుల్లా ప్రవర్తిస్తు ప్రజలను భయాభ్రాంతులకు గురిచేస్తున్నారని చైర్మన్ మాబున్నిసా అవేదన చెందారు. నంద్యాల్లో కొందరు టిడిపి నాయకులు అదేపనిగా సచివాలయాల వద్ద శిలాపలకాలను, సచివాలయ ఉద్యోగులను బెదిరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. సాక్షాత్తు రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ నియోజకవర్గంలో ఘటన జరగడం ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. దాడిజరిగిన సంఘటనపై పలు అనుమానాలకు తావిస్తుంది. టిడిపి నాయకులు ఎప్పుడు లేని కొత్త సంస్కృతిని ఉద్దేశపూర్వక కక్షసాధింపు రాజకీయాలు చేస్తుండడంతో ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా అర్ధరహిత పదాలతో మనల్ని ఏవరా ? అపేది అంటూ టిడిపి బ్యానర్లు కడితే ఏవరు వస్తారో చుద్దాం అంటూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నారు. ఒక్కసారి సచివాలయంలో ఘర్షణపై ప్రజలు అందోళనకు గురయ్యారు. సంఘటన తెలుసుకున్న త్రీటౌన్ సిఐ నరసింహులు తన సిబ్బందితో పాటు సచివాలయం చేరుకున్నారు. ఇరువురినితో మాట్లాడి ఏమి జరిగింది, ఎలా జరిగింది అనే విషయాన్ని విచారించే పనిలో నిమగ్నమయ్యారు.

## పంటల సాగుపై రైతులకు మెళుకువలు

**కోడుమూరు, జూన్ 22, ప్రభాతవార్త :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసుకునే రైతాంగానికి కోడుమూరు వ్యవసాయ అధికారి రవిప్రకాష్ పంటల సాగుపై మెళుకువల గురించి వివరించారు. కోడుమూరు మండలం వర్కూరు గ్రామంలో రైతులు సాగు చేసిన పత్తి పంటలను వ్యవసాయ అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా పత్తి పంటలను సాగు చేసిన రైతులతో వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ మాట్లాడారు. పత్తి పంటలను విత్తన సాగు చేసిన 60 రోజుల దాకా ఎలాంటి పిచికారి చేయరాదన్నారు. రైతులకు పంటల సమగ్ర శస్య రక్షణ చర్యలపై అవగాహన లేక అనవసరంగా పిచికారి చేయడం ద్వారా పంటలు దెబ్బతినే పరిస్థితులు ఉన్నాయన్నారు. అందుకే పంటల సాగుపై రైతులకు అవగాహన ఉండాలని కోరారు. ప్రస్తుతం సీజన్‌లో పంటలను సాగు చేసిన రైతు సోదరులు పంటలను నాశనం చేసే చీడ పురుగుల నివారణకు తప్పని సరిగా గ్రామాలల్లో ఉండే తమ వ్యవసాయ సిబ్బందితో సరైన సూచనలు తీసుకొని పిచికారి చేసుకోవాలని సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో మండలంలో సాగు చేసిన పంటలకు ఈ ఏడాది ప్రారంభం నుంచి అనుకూలించిన వర్షాలకు పంటలన్నీ ఆశాజనకంగా ఉన్నాయ న్నారు. ఈయన వెంట విఐఎ అనుష,ప్రకాష్,రైతులు బలరామిరెడ్డి,సుధాకర్,గోవిందులు ఉన్నారు.

## పిడిఎస్‌యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి



**కర్నూలు విద్య, జూన్ 22, ప్రభాతవార్త:** శాస్త్రీయ విద్యాసాధనకై, ప్రభుత్వ విద్యా పరిరక్షణకై నిరంతరం ఉద్యమిస్తున్న పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఈనెల 29న విజయవాడలో జరుగు పిడిఎస్‌యు రాష్ట్రస్థాయి జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి రఫీ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా స్థానిక కర్నూలు నగరంలో ఓ ప్రైవేట్ కళాశాల అవరణలో పిడిఎస్‌యు శ్రేణులు కౌన్సిల్ నిర్వహణ పత్రాలను విడుదల చేశారు. ఈసందర ్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ 1974లో ఏర్పడిన పిడిఎస్‌యు స్వేచ్ఛా సమానత్వం కోసం శాస్త్రీయ విద్యాసాధన కొరకు నూతన ప్రజాస్వామిక వ్యవస్థ నిర్మాణం కోసం అవిశ్రాంతంగా కృషిచేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను హక్కుగా బాధ్యతగా ప్రజలందరికి అందిస్తామని చట్టం చేశారు తప్ప దాని అమలుకు నోచుకోలేక ప్రైవేట్ విద్యాసంస్థలు ఆర్థికమే ధ్యేయంగా విద్యను అంగడి సరుకుగా మార్చేశారన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక హోదా, విభజన హామిలు, కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుపైన, విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకై పిడిఎస్‌యు ముందుండి పోరాడిందన్నారు. ఉన్నత సాంకేతిక విద్యాసంస్థల్లో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలపై భవిష్యత్తు కార్యచరణ రూపొందించి విద్యారు ్థలను చైతన్యపరిచి ఉద్యమించేందుకు సన్నద ం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు షాహిద్, సహాయ కార్యదర్శి బాలాజీ, నాయకులు నాగరాజు, బాష, కళ్యాణ్, నాయమతుల్లా, వీరేంద్ర పవన్, హరి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరు సొసైటీ పదవి కోసం తమ్ముళ్ల పోటా పోటీ

**కోడుమూరు, జూన్ 22, ప్రభాతవార్త :** కోడుమూరు సింగిల్ విండో తాత్కాలిక అధ్యక్ష స్థానం కోసం తెలుగు తమ్ముళ్లు తన కంటే తనకే ఇవ్వాలని పట్టుబడుతున్నారు. ఈ మేరకు ఎవరికీ వారు నియోజకవర్గ టీడీపీ నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డి ఆశీస్సుల కోసం ప్రదక్షణలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ సందర్భంగా రైతులకు సొసైటీ సేవలు ఎంతో అవసరం. అందుకే సొసైటీ పరంగా రైతులకు ప్రయోజనాలను అందించేందుకు తాత్కాలిక సొసైటీకి అధ్యక్ష స్థానం ఏర్పాటు అవసరం. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడిన తెలుగు దేశం ప్రభుత్వం రాష్ట్రంలో ఆయా సంస్థలకు అధికారికంగా పాలక వర్గాల ఎంపిక ప్రక్రియ కార్యక్రమాలు ఇంకా ఏడాది కాలం వరకు నియామకాలు ఉండవనేది తెలుస్తోంది. అప్పటి వరకు పాలక వర్గ సంస్థలకు తాత్కాలిక నియామకాలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పర్యావసనలో భాగంగానే రాష్ట్రంలో అన్ని చోట్ల ఉన్న పాలక వర్గాలకు తాత్కాలికంగా పదవులను నియమించే ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. ఇదే జరిగితే కోడుమూరు సొసైటీ స్థానంకు కూడా అధ్యక్షత స్థానంను భర్తీ చేసే అవకాశాలు ఉన్నాయి. అందుకే ఈ నియమకాలు జరుగుతాయని తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ నాయకుల్లో కొందరు కోడుమూరు సొసైటీ స్థానం కోసం తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. మండల స్థాయిలో తెలుగు దేశం పార్టీలో సినియర్లుగా ఉన్న నాయకులు కె.యి మల్లికార్జునగౌడ్,బి.వి గోపాల్ నాయుడు,ఇ.రవీంద్ర గౌడ్,బలరామ్,ఆర్యవైశ్యుల సంఘం నుంచి లింగం బాలక్రిష్ణయ్య,పులకుర్తి గ్రామ టీడీపీ నాయకులు త్రీవేదిలు ఈ పదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఎమైన కోడుమూరు సొసైటీ స్థానం కోసం పోటీ పడుతున్న తెలుగు తమ్ముళ్లలో కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి,కోడుమూరు నియోజకవర్గ నేత ఆశీస్సులు ఎవరికీ అందిస్తారో అనేది కొసమేరుపు...

## ఫారెస్టు అదికారుల గిరిజనులపై వేదింపులు అపాలి



**నంద్యాల, జూన్ 22,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లాలోని పచ్చర్ల గ్రామంలో వున్న చెంచులపై ఫారెస్టు అదికారుల వేదింపుల తగ్గించుకుని సహణములో నడుచుకోవాలని సిపిఐ నాయకులు గాలి రవికుమారు కోరారు.పచ్చర్ల గ్రామంలో చెంచులకు ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందడము లేదని వారి జీవన విదానము అడవిలో వున్నా దోమలేరా కర్రలను తీసుకుని అమ్ముకోవడము అని అన్నారు. గతంలో అదికారుల వేదింపులు లేవని ఇపుడు అదికారుల వేదగింపులు ఎక్కువైయ్యాయని అందువల్ల తమ జీవన విదానముపై బారము పడి బతుకుదెరువు కోల్పోతున్నామని అంటున్నారు. కనుక అదికారులు తమపై దయచూపాలని వారుకోరుతున్నారు.


## చిన్న తనం నుంచే పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి

### - విద్యార్థులకు బ్యాంకు సేవలపై బ్యాంకర్ల అవగాహన సదస్సు

**కోడుమూరు, జూన్ 22, ప్రభాతవార్త :** విద్యార్థులకు చిన్న తనం నుంచే పొదుపు చేసుకోవడం అలవాటు చేసుకోవాలని కోడుమూరు ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ బి.లక్ష్మీనారాయణ సూచించారు. స్థానిక ఎపి మోడల్ పాఠశాలల్లో విద్యార్థులకు పొదుపు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు,ప్రతి ఒక్కరూ ఖాతాలు చేసుకోవడం,బ్యాంకు సేవల గురించి బ్యాంకు అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత చదువులను చదువుకునేందుకు ఎస్‌బిఐ బ్యాంకు ఆర్థిక రుణాలు అందించే సేవల గురించి పేర్కొన్నారు. బ్యాంకుల్లో ఖాతాదారులుగా చేరిన వారికి ప్రభుత్వ పరంగా అందించే సేవలు గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పిఎం జీవన్ జ్యోతి భీమాయోజనా,ప్రధాన మంత్రి సురక్ష యోజన పథకాల ఆవశ్యకత గురించి కూడా విద్యార్థులకు తెలియజేశారు. అంతే గాక ఇటీవల కాలంలో ప్రజలకు అవగాహన లేక పోవడం వల్ల సైబర్ నేరగాళ్ల మోసాలకు ఖాతా దారులు మోస పోతున్నారని, ముఖ్యంగా వీటి గురించి జాగ్రత్తలు వహించాలని కోరారు. అధిక వడ్డీలు ఇస్తామని, వ్యక్తి గత రుణాలు ఇస్తామని చెప్పి ఖాతా దారులు నుంచి వారి వివరాలను అన్నింటినీ తీసుకొని వారి ఖాతాల నుంచి నగదు మొత్తాలను కాజేస్తున్నారని, వీటిపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అలాగే కొన్ని ప్రైవేటు సంస్థల్లో నగదును జమ చేస్తే అధిక వడ్డీలు ఇస్తామని, అదే విధంగా మరి కొన్ని ప్రైవేట్ చిట్ సంస్థలు రిజర్వు బా ్యంకుల అనుమతి లేకుండా చిట్స్ వినియోగిస్తున్నారని, ఇలాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ఖాతా దారులకు సొమ్ములకు భద్రత కల్పించేది ఒక్క బ్యాంకులే అని చెప్పారు. ఎలాంటి మోసాలకు గురి కాకుండా బ్యాంకుల్లోనే డిపిజిట్లు చేయండి, అంతే గాక బ్యాంకులు ఖాతాదారులకు అందించే సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అందుకే ప్రతి ఒక ఖాతా దారుడుకు అవసరమయ్యే సేవల గురించి, వారికి అవసరమయ్యే ఆర్థిక రుణాల గురించి నేరుగా బ్యాంకులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్‌బిఐ బ్యాంకు అధికారులు సుదర్శన్‌రెడ్డి,వి.ఆంజినేయులు,అశోక్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి, అధ్యాపకులు పి.జి ప్రసాద్‌రెడ్డి,వర్క్ షాప్ రిసోర్స్ పర్సన్లు ఎ.నబి రసూల్,పులికొండ,బిసి రాము నాయక్‌లు పాల్గొన్నారు.

## ఆయుర్వే యునాని వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### = మెడికల్ ఆఫీసర్ అతావుర్ రెహమాన్



**ఆదోనిలీగల్, జూన్22, ప్రభాతవార్త;** ప్రజలకు అద్భుతమైన ఆరోగ్యాన్ని అందించే ఆయుర్వేద యూనాని వైద్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ సర్వజన వైద్యశలలో ఏర్పాటు చేసిన ఆయుష్‌శాఖ ప్రముఖ వైద్యాధికారి డాక్టర్ ఎం.డి.అతావుర్ రెహమాన్ తెలిపారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో ముచ్చటించారు. స్వచ్ఛమైన, సహజసిద్ధమైన మందులను తేనెలో కలిపి ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ మందుల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉండవన్నారు. ఇంగ్లిష్ మందులు ఉపయోగించడం వల్ల మనిషికి సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయన్నారు. స్కిన్, గర్భ సంబంధమైన, కిడ్నీ తదితర సంబంధమైన వ్యాధులకు తమ ఆస్పత్రిలో చికిత్సలు లభిస్తాయన్నారు. ఇటీవల నూతనంగా నిర్మించిన ఈ ఆస్పత్రికి 15 రోజుల్లో ప్రభుత్వం నుంచి మందులు వస్తాయన్నారు. ఈ యూనాని మందులు నవాబుల కాలం నాటివని, తమ ఆస్పత్రిలో 10 పడకలు రోగుల కోసం ఏర్పాటు చేశామన్నారు. త్వరలో ప్రభుత్వం ఖాళీగా ఉన్న కాంపౌండర్ 02, ఎంఎన్ఓ 03, ఎఫ్ఎన్ఓ 03, స్టాఫ్‌నర్స్ 02, ఏఎన్ఎం 01, అటెండర్ 02, వాచ్‌మెన్ 01 పోస్టులను భర్తీ చేస్తారని పేర్కొన్నారు. మొత్తం 16 పోస్టుల్లో 11 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. రోజూ 60 నుంచి 70 మంది వరకు ఓపీలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి తెలిపారు. అందరికీ అందుబాటులో ఉన్న వైద్యసేవలను ప్రజలు గుర్తించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. .

## కొబ్బరి చెట్లను పరిశీలించిన అంబూడ్స్‌మెన్



**నందికొట్కూరు, జూన్ 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శాతనకోట గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం చేపట్టిన కొబ్బరి తోటను జిల్లా అంబూడ్స్ పర్సన్ శనివారం ఆర్.సురేంద్రకుమార్ పరిశీలించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రైతు అల్వాల సుహాసిని 1.46 ఎకరాలలో 80 మొక్కలు నాటడం జరిగిందని మొక్కలు ఉన్నాయని ఆయన తెలిపారు. పొలంలో ఫాంపాండ్ కూడ ఏర్పాటు చేయడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఏపిఓ అలివేలమ్మ, ఏపిఓ. టిఏ, ఎఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షను రద్దు చేయాలి



**నందికొట్కూరు, జూన్ 22, ప్రభాతవార్త:** నీట్ ప్రశ్నా పత్రాలు లీక్ అయ్యాయని వస్తున్న ప్రచారంపై కేంద్రం స్పంధించి వెంటనే నీట్ పరీక్షను రద్దు చేయాలని పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.ఆది డిమాండ్ చేశారు. శనివారం విలేకర్లతో ఆయన మాట్లాడుతు నీట్ పరీక్షలో 67 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు వచ్చాయని, గత సంవత్సరం చూస్తే ఒకరికి లేక ఇద్దరికి మాత్రమే ఫుల్ మార్కుఉ వచ్చాయని ఈ ఏడాది ఏవిధంగా అతత్యధిక మార్కులు వచ్చాయో తెలియాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. కావున కేంద్రం నీట్ పరీక్షను రద్దు చేసి పేపర్ లీక్ చేసిన వారిపై క్రిమినల్ యాక్టు కేసులు నమోదు చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజలకు శుద్ధమైన నీటిని అందించాలి



**పత్తికొండ, జూన్ 22, ప్రభాతవార్త :** ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ విష్ణువర్ధన్‌రెడ్డి,ఈఓ నరసింహుడులు అన్నారు. శనివారం మేజర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ విష్ణువర్ధన్‌రెడ్డి,ఈఓ నరసింహుడులు వాటర్ వర్కర్లు,వాటర్‌మెన్, శానిటేషన్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయతీ పత్తికొండ పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో తాగునీరు ఎక్కడ కలుషితం కాకుండ ఎప్పటికప్పుడు లీకేజీలను మరమత్తులు చేయాలన్నారు. అలాగే వాటర్ ట్యాంకులు శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలన్నారు. శానిటేషన్ పనులు ఎక్కడా నిర్లక్ష్యం చేయకూడదని వారు సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్కర్స్ ఉచ్చీరప్ప,అయ్యప్ప,రాము,సతీష్, మర్రిస్వామి,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

### :- పరుగుపందెంతో ఆకట్టుకున్న యువత



**పెద్దకడుబూరు, జూన్ 22, ప్రభాతవార్త :** పెద్దకడుబూరు మండలంలో ఆయా గ్రామాల్లో శనివారం ఏరువాక పౌర్ణమి వేడుకలు రైతు సోద రులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయాన్నే పొలంలో తమ కాడెద్దులతో దుక్కిదున్నారు. అనంతరం ఎద్దులకు రంగులు వేసి సాయంత్రం ఊరేగింపు చేపట్టారు. చిన్నకడుబూరు ,పెద్దకడు బూరు,హనుమాపురం తదితర గ్రామాల్లో యువత పరుగు పందెం పోటీల్లో భారీ సంఖ్యలో పాల్గొ న్నారు. గ్రామ పొలిమేర నుండి గ్రామంలోకి యువ కులు పోటీ పడి పరుగు పందెంలో పాల్గొన్నారు. పరుగు పందెంలో విజేతలుగా నిలిచిన యువతకు గ్రామ పెద్దలు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు,వైసిపి,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 6వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశం కోసం నెలాఖరు చివరి గడువు

**గడివేముల, జూన్22, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి, ఇంటర్ ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈనెల చివరిలోగా పాఠశాల, కళాశాలలో చేరాలని ప్రిన్సిపల్ శైలజ శనివారంనాడు ప్రకటన ద్వారా తెలిపారు. ఆమె మాట్లాడుతూ 6వ తరగతి, ఇంటర్ ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు జూన్ నెల ఆఖరిలోపు తప్పనిసరిగా పాఠశాల కళాశాలలో చేరాలన్నారు. లేనిపక్షంలో మిగిలిన ఖాళీ సీట్లను ఇతర విద్యార్థులకు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వీలైనంత త్వరగా విద్యార్థులు తమ టీసీలను పాఠశాలకి, కళాశాలకు సమ్పపంచి అడ్మిషన్ పొందాలని కోరారు. అలాగే 7, 8 తరగతులకు వారం రోజులుమాత్రమే గడువుఉందని, ఆసక్తి గలవారు ఆదర్శ పాఠశాలలను సంప్రదించాలన్నాం

## పీఎం కిసాన్ లబ్దిదారుల సమస్యలను పరిష్కరించండి



**బేతంచెర్ల ,జూన్ 22, ప్రభాతవార్త:** ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు అందిస్తున్న పీఎం కిసాన్ పథకంలో ఎవరికైన లబ్దిదారులకు సమస్యలు తలెత్తి ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని మండల వ్యవసాయాధికారి కిరణ్ కుమార్ వ్యవసాయశాఖ సిబ్బందికి సూచించారు. శనివారం స్థానిక కార్యాలయం నందు వ్యవసాయశాఖ సిబ్బందికి నెలవారి సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు పత్రాలు, పీఎం కిసాన్, ఎరువుల నిల్వాలు, 2023 కరువు జాబితాలో పెండింగ్‌లో ఉన్నవారి బ్యాంకు ఖాతాల పై చర్చించడం జరిగింది. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అందుబాటులో ఉండి అన్ని రకాల సలహాలు, సూచనలు ఇవ్వాలని సిబ్బందికి ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఏఈవోలు మధు, మహమ్మద్, బెన్నీ రాజు, వ్యవసాయశాఖ సహాయకులు పాల్గొన్నారు.



## డిజీపీ తిరుమలరావును కలిసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు హాస్పిటల్, జూన్ 22, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజీపీ ద్వారక తిరుమలరావును కర్నూలు ఎంపీ బసి _్తపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరిలోని డిజీపీ కార్యాలయంలో ఏపీ పోలీస్ బాస్‌ను కలిసిన ఎంపీ పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా ఎంపీ నాగరాజు జిల్లాలో నేరాలపై డిజీపీ తిరుమలరావుతో చర్చించారు.

## పరిపాలన సంబంధ బదిలీలు ఉంటాయి

### -ఉద్యోగులకు తప్ప ఉపాధ్యాయులకు కాదు

### -టీచర్ల సంఘాలతో విద్యామంత్రి సమావేశం



**నంద్యాల విద్య, జూన్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత అన్ని సమస్యలను పరిష్కరించేందుకు అన్ని ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఆ తరవాతనే బదిలీపై నిర్ణయం ఉంటుందని తెలిపారు. జిల్లా పరిధిలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు పరిపాలన సంబంధంగా మాత్రమే ఉంటాయన్నారు. ఉపాధ్యాయులకు బదిలీలకు సంబంధించి ప్రతే ్యక నోటీఫికేషన్ విడుదల చేస్తారు. ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం గ్రిన్‌సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రస్తుతం ఉన్న 62 సంవత ్సరాలు పదవీ విరమణ వయసును 60 సంవత ్సరాలక తగ్గించే అలోచన లేదని తెలుపుతున్నారు. ఆర్థిక సంబంధమైన అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు శ్వేతపత్రం సమర్పించిన తరువాత ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులతో సమీక్ష నిర్వహించి ఐఆర్ డిఏ బకాయిలపై చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఆర్థికశాఖ అనుమతితో జూలై 10 తరువాత డిఎస్సీ-2024 నూతన నోటిఫికేషన్ వెలువడనున్నట్లు తెలుసో _ంది. అసెంబ్లీ సమావేశాల తరువాత ముఖ్యమంత్రి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకే డిప్యూటి డిఈఓ, మండల విద్యాశాఖాధికారుల పదోన్నతులు ఇవ్వాలని సంఘాలు కోరుతున్నాయి. 2021 జూలైకి ముందు ప్రభుత్వ ఉత్తర్వులు ఎలాగైతే ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉంచారో అలాగే ఉంచాలని సంఘాలు కోరుతున్నాయి. ఈసమస్యలన్నింటిపై ఉపాధ్యాయ సంఘాలు విద్యాశాఖ మంత్రికి వినతిపత్రాన్ని ఇవ్వడం విశేషం.

## అనుమతులు లేకుండా నిర్మించిన వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

### -టిడిపి జిల్లా అధ్యక్షులు టి తిక్కారెడ్డి



**కర్నూలు హాస్పిటల్, జూన్ 22, ప్రభాతవార్త:** వైఎసా ్సర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదు సంవత్సరాల పాలనలో ఎక్కడికక్కడ ప్రభుత్వ స్థలాలను కబ్జాచేసుకునేలా తమ పార్టీ కిందిస్థాయి నాయకులను, గుండాలను ప్రోత ్సహించారని ఇందులో భాగంగా కర్నూలు నగర నడిబొడ్డున ఉన్నటువంటి అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ స్థలాన్ని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమించుకొని వైసీపీ కార్యాలయ నిర్మాణాన్ని చేపట్టి కోట్లాది రూపాయల విలువచేసే స్థలాన్ని లీజు గానీ, అప్రూవల్ లేకుండా నిర్మాణాలు చేపట్టి, విశాఖ, రుషికొండ ప్యాలెస్‌కు మించి నిర్మాణం చేశారని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన ఈభవనాన్ని తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని టిడిపి పార్లమెంటు అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి శనివారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌ను పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంకుమార్, కె తుగ్గలి నాగేంద్రలతో కలిసి విజ్ఞప్తి చేశారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



**ఆదోనిలీగల్, జూన్22, ప్రభాతవార్త;** ఆదోని రైలే ్వస్టేషన్ యార్డుకు దగ్గరలో శనివారం కి.మీ. నం.494/38 డౌన్‌లైన్ రైల్వే ్వ ట్రాక్ వద్ద గుర్తు తెలియని ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని రైల్వే ఎస్ఐ కె.గోపాల్ తెలిపారు. ఉదయం 9;15 గంటల సమయంలో ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని చెప్పారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు 9849157634 ఫోన్ చేసి సంప్రదించాలని సూచిం చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించడం జరిగిందని, కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

## క్యాబినెట్ మంత్రులను కలిసిన మాజీ మార్కెట్ యాడు ఛైర్మన్





**నంద్యాల, జూన్ 22,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర మంత్రులు శాసన సభ్యులుగా ప్రమాణ చేయగా వారికి అమరావతిలో మాజీ మార్కెట్ యాడు ఛైర్మన్ గడ్డం నాగేశ్వరరెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు చెప్పారు. రాష్ట్ర మంత్రులు అయిన బిసి జనార్దనరెడ్డి, టిజి భరత్‌ను కోవెలకుంట్ల మాజీ మార్కెట యాడు ఛైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి శనివారము అమరావతిలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారము రాష్ట్ర వాసన సభలో స్పీఖరు ఎన్నికల సందర్భముగా మంత్రులు బిసి., భరత్‌లు శాసన సభకు రావడముతో అక్కడ వారిని గడ్డం మర్యాదు పూర్వకముగా కలిసి శుబాకాంక్షలు తెలిపారు.

## కల్లుదేవకుంట వలసకూలీ ఆత్మహత్య

### :-రైలుకు ఎదురెళ్ళి ఆత్మహత్యకు పాల్పడిన వైనం

### :-కన్నీరు మున్నీరైన కుటుంబ సభ్యులు



**మంత్రాలయం, జూన్ 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామానికి చెందిన ఓ వలస కూలీ శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. వివరాలమేరకు గ్రామానికి చెందిన కురువ వీరనాగప్ప(45) తమ బ్రతుకుదెరువు కోసం తెలంగాణ రాష్ట్రం, సికింద్రాబాద్‌లో నివాసం ఉంటున్నారు. గతకొంత కాలంగా వీరనాగుడు భార్య పార్వతితో గొడవలకు పాల్పడుతుండేవాడు. అయితే ఏమి జరిగిందో తెలియదు. జీవితంపై విరక్తిచెంది ఆత ్మహత్య చేసుకోవాలని సికింద్రాబాద్ రైల్వే పట్టాలపై ఎదురుగా వస్తున్న రైలుకు ఢీకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. కుటుంబ పెద్దదిక్కు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆత్మహత్యకు పాల్పడ్డ వ్యక్తికి ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## ఎద్దుల పరుగు పందెంలో రెండుసార్లు విజేత..

**కోసిగి, జూన్ 22, ప్రభాతవార్త :** రైతులకు వ్యవసాయంలో తోడుగా ఉంటున్న ఎద్దులను ఏడాదికొకసారి ముస్తాబు చేసి వాటిని ఊరేగించి పరుగు పందెంలోపరిగెత్తించి సంబరాలు చేసు కుంటారు.. ఇందులో భాగంగా తమ్మగేని రైతు కుటుంబానికి చెందిన ఎద్దులు ప్రతిసారి మొదటిస్థానంలో వస్తుండడం విశేషం.. శనివారం స్థానిక కడపాలెంలోని మారెమ్మ దేవాలయం సమీపంలో జరిగిన ఎద్దుల పరుగులపందెంలో తమ్మనిగేని గోపాల్, గోవిందు అనే రైతులకు సంబందించిన ఎద్దులు ముం దంజలో వచ్చాయి.. దీంతో ఆ రైతుల కళ్లలో ఆనందబాష్పాలు వచ్చాయి.. వ్యవసాయంలో తోడుగా ఉంటున్న బసవన్నలు ఈ లాంటి ప్రతిష్టకరమైన పందెంలో కూడాతమను గెలిపించాయని ఆ రైతులు సంతోషం వ్యక్తం చేసారు..పొలాలకు మాత్రమే కాకుండ తమ ఎద్దులను ఇంటో ్లనే వాటినిబాగా చూసుకుంటా మని, ముఖ్యంగా ఈలాంటి ఏరువాక పున్నమి రోజున తమ ఎద్దులను అలకరించడంతో పాటు పలుదేవాల యాల చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తామని, అందుకే తమ ఎద్దులకు రేణుక ఎల్ల మ్మ, మారెమ్మ దేవతలు తోడుగా ఉంటారనిరైతులు గోపాల్, గోవిందులు గెలిచిన ఎద్దులను ముద్దాడారు.. అనం తరం ఇంటి వద్దకు వెళ్లడంతోనే ఎద్దులతో ఆ కుటుంబానికి చెందిన వారు అలాగే వీధిలోని వారు ఎద్దులను ముద్దాడి ఫోటోలను తీసుకున్నారు..



## జలవనరుల శాఖను....ఆదాయవనరుల శాఖగా మార్చుకున్న కొందరు అధికారుల



**నంద్యాల విద్య, జూన్ 22, ప్రభాతవార్త:** జిల్లాలో జలవనరుల శాఖపై సోషల్ మీడియాలో పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కెసి కెనాల్ 0 కిలో మీటరు నుంచి 261 కిలో మీటరు వరకు విస్తరించి ఉంది. సుంకేసుల అనకట్ట నుంచి ప్రారంభమయ్యే కెసి కెనాల్ కర్నూలు, నంద్యాల జిల్లాలతో పాటు కడప జిల్లాలోని నిమ్మనాయుని పల్లె గ్రామం వరకు విస్తరించి ఉంది. కెసి కెనాల్

### - కావాల్సిన వారికి కాసులు కురిపించే వైనం

నిర్వహణ మరమ్మత్తుల కోసం ప్రతి సంవత ్సరం ప్రభుత్వం నుండి సుమారు రూ.25 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు నిధులు కేటాయిస్తుంది. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన 2019 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు ఎంత కాల్వ మరమ్మత్తుల కోసం ఖర్చుచేసింది. ఎంత పనిజరిగింది అన్ని వివరాలు మొత్తం అధికారులు జిల్లాలోని ప్రస్తుత శాసన సభ్యులకు, మంత్రులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు. ఈపరిధిలో నుంచి కెసి కెనాల్ నిర్వహణ కోసం నలుగురు డిఈలు, ఒక ఈఈ కూడ ఉంటారు. అయితే జలవనరుల శాఖ విభాగం చూసే ఈఎన్‌సి పేరుకు మాత్రమే ఉన్నాడని అన్ని వివరాలు చూసేది మరొక్క వ్యక్తి అని సోషల్ మీడియాలో వార్త హాల్‌చల్ చేస్తోంది. ఆ శాఖలో నచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం, నచ్చని అధికారులను అప్రధాన్యత పోస్టులో ఇవ్వడం జరుగుతుందనేది ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎస్ఆర్‌బిసిలో ఉన్న అధికారులు కూడ రెండు పదవులు చేస్తున్నారని 7 సంవత ్సరాలుగా అదేశాఖలో ఉండడం పలు విమర్శలు చోటుచేసుకుంటున్నాయి. ఆ శాఖలో అధికారులు ఉన్నతాధికారుల మన్ననలతో అక్రమాలు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈశాఖలో సుమారు కొన్ని కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ఆ శాఖలోని కిందిస్థాయి సిబ్బంది గుస గుసలాడుకోవడం విశేషం. కెసి కెనాల్ కింద జరిగిన పనుల వివరాలు అధికారులు తెలపాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు.

## ఎస్సీ ఎస్టీ కేసు పై డీఎస్పీ విచారణ




**చాగలమర్రి ,జూన్ 22, ప్రభాతవార్త:** మండలంలోని రాంపల్లె గ్రామంలో గత ఏడాది నవంబర్‌లో పొలం దున్నిన సంఘటన పై కోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ ఎస్టీ కేసు పై విచారణ చేపట్టినట్లు ఆళ్లగడ్డ డీఎస్పీ షర్పుద్దీన్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతూ మండలంలోని రాంపల్లె గ్రామంలో రఘునాథరెడ్డి ఆయన సోదరుడి భార్య ప్రభావతమ్మకు పొలం తగాదా ఉందని అదే పొలాన్ని కొందరు రఘునాథరెడ్డి వర్గీయులు కౌలుకు తీసుకుని సాగుచేసుకుంటుండగా ప్రభాతవమ్మ పొలం దున్నివేసిందని జరిగిన సంఘటన పై విచారణ చేసి ఎసీ ్స ఎస్టీ కేసు నమోదుచేయాల్సిందిగా కోర్టు నుంచి ఆదేశాలు తెచ్చుకోవడంతో ఈ కేసు పై ఈ రోజు విచారణ చేపట్టడం జరిగిందన్నారు. పొలం వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరిగిందని వీఆర్వో వెంకటరామిరెడ్డి కౌలుకు తీసుకున్న వారిని మరికొందరిని విచారించడం జరిగిందన్నారు. ఇంకా కొంత మందిని విచారించాల్సి ఉందని అందరిని విచారించిన తరువాత ఈ కేసు పై తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ పొలం కౌలుకు ఇచ్చిన రఘునాథరెడ్డి ఇదే పొలం విషయం పై ప్రభావతమ్మ పై గతంలో విచక్షణరహితంగా దాడికి పాల్పడడంతో అతని పై కూడా రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విచారణలో ఎస్ఐ రమణయ్య తదితరులు ఉన్నారు.

## జనసేనలోకి 25 కుటుంబాలు




**ఆళ్లగడ్డ, జూన్ 22, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధికారి ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణరెడ్డి అధ్వర్యంలో శనివారం 25 కుటుంబాలు వైసీపీ నుండి జనసేనలో చేరారు. నెట్ల మహేశ్వరి, హరినాద్‌రెడ్డి, ఐదువ వార్డు మెంబరు ఓబులేసు, శ్రీనివాసరెడ్డి, నెట్ల రాజశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, ఎల్ శివరామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, బి రాజు, అయ్యాల చెన్నయ్యలకు ఇరిగెల సూర్యనారాయణరెడ్డి పార్టీ కండువా వేసి జనసేనలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ తాలూకలో ఎన్డియే కూటమి జనసేన పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాలూక జనసేన పార్టీ ఎస్సీ సెల్ నాయకులు డాలు రత్నమయ్య, ఆర్ల చిన్న సుబ్బయ్య, బుజ్జి. దస్తగిరి, మద్దూరు ఓబులేసు, రాంపల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం



**బనగానపల్లె ,జూన్ 22, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం నందివర్గం పోలీస్‌సే ్టషన్ పరిధిలో గల పలుకూరు గ్రామానికి చెందిన ఇందిరా(27) అనే వివాహిత అదృశ్యమైనట్లు నందివర్గం ఎస్ఐ పి.తిరుపాలు శనివారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు పలుకూరు గ్రామానికి చెందిన బాల తిమ్మరాజుతో గోస్పాడు మండలం యలూరు గ్రామానికి చెందిన ఇందిరాతో ఏడు సంవత్సరాల క్రితం వివాహమైందన్నారు. శుక్రవారం ఇందిరా బజారుకని వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో యలూరులోని ఇందిరా బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులను విచారించగా ఆచూకీ లభించకపోవడంతో భర్త బాలతిమ్మరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపాలు తెలియజేశారు. కాగా వివాహితకు రెండేళ్ల కుమారుడు ఉన్నాడు.

## రైతు ఆత్మహత్య యత్నం..



**కోసిగి, జూన్ 22, ప్రభాతవార్త :** కోసిగి మండల పరిధిలోని కోల్మాన్‌పేట గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసులు పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నానికిపాల్పడ్డాడు.. గ్రామానికి చెందిన శ్రీనివాసులకు ఉన్న పొలంలో పంటల కోసం అప్పులు చేసి సాగు చేసినా పంటలు చేతికిరాకపోవడంతో అప్పులు అధికమయ్యాయి.. దీంతో అప్పుల బాధ తట్టుకోలేక ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందుసేవించి అపస్మారక స్థితిలో పడి ఉండగా చుట్టు పక్కల వారు గమనించి రైతు శ్రీనివాసులను కోసిగి ప్రభుత్వాసుపత్రికితీసుకొచ్చారు.. అక్కడ ప్రధమ చికిత్స చేయించి మెరుగైన చికిత్స నిమిత్తం 108 అంబులెన్సులో ఆదోని ప్రభుత్వా సుపత్రికి తరలించారు..

## కొలనుభారతి క్షేత్రంలో భక్తుల రద్దీ



**కొత్తపల్లి, జూన్22, ప్రభాతవార్త :** మండంలోని కొలనుభారతి క్షేత్రంలో భక్తులరద్దీ నెలకొంది కొలనుభారతి అమ్మవారికి శనివారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి చారుఘోషిణి నది జలాలతో జలాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు సుదూర ప్రాంతాలనుంచి వచ్చి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం సప్తశివాలయాలను దర్శించుకుని చిన్నారులకు వారి తల్లిదండ్రులు ఆలయ అర్చకుల సమక్షంలో బీజాక్షరాలు దిద్దించి 31 మంది చిన్నారులకు అక్షరాభ్యాసకార్యక్రమం నిర్వహించారు.

## జోరుగా పేకాట..!

### :- పట్టించుకోని అధికారులు..

**పత్తికొండ, జూన్ 22, ప్రభాతవార్త :** పత్తికొండ మండలంలో పేకాట జోరుగా సాగుతుంది. పట్టణంలోని కొత్త మండిగిరి దగ్గర పేకాట జోరుగా సాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని అక్కడున్న స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాగే కొత్త మండిగిరి పంచాయతీ పరిధిలో వడ్ల గిడ్డయ్య పొలం వద్ద, చాకలి వంక దగ్గర, కుంట దగ్గర విచ్చలవిడిగా పేకాటరాయుళ్లు పేకాట ఆడుతున్నారు. పేకాట స్థావరాలపై దాడులు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. పేకాటరాయుళ్లు రోజురోజు స్థలాన్ని మారుస్తూ పేకాట యధేచ్ఛగా ఆడుతున్నారు. అయితే ఇదంతా అధికారులు తెలిసే జరుగుతుందా..లేక ఏమైన ముడుపులు ముడుతున్నాయా..అనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. యువత పెడదారిన పడకుండ అధికారులు దాడులు నిర్వహించి పేకాటరాయుళ్ల ఆట కట్టించాలని ప్రజలు కోరుతున్నారు.

## మెడికల్ స్టోర్ తనిఖీ

### - ముందస్తు సమాచారంతో మూతపడ్డ మెడికల్‌స్టోర్లు



**చాగలమర్రి ,జూన్ 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చాగలమర్రిలోని మెడికల్‌స్టోర్లను నంద్యాల జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ దాదా ఖలందర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చాగలమర్రిలోని ప్రజా మెడికల్ స్టోర్, ఎస్‌హెచ్ మెడికల్‌స్టోర్లను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీల్లో భాగంగా షాపుల్లోని కొన్ని మందులను పరిశీలించి వాటిని ల్యాబ్‌కు పంపడం జరిగిందని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ల్యాబ్ రిపోర్ట్ అనంతరం ఉన్నతాధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రాక గురించి ముందస్తు సమాచారం ఉండడంతో చాగలమర్రిలోని పలు మెడికల్ స్టోర్లను మూసివేయడం కొసమెరుపు.

## బెలుం గ్రామంలో 41 రోజు గ్రామదేవతల పండుగ

**కొలిమిగుండ్ల, జూన్ 22, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం గ్రామంలో గత 41 రోజుల మునుపు గంగమ్మ, సత్యమ్మ, మారెమ్మ గ్రామ బొడ్డురాయి ప్రతిష్టించడం జరిగింది. ఆరోజు నుండి నేటి వరకు 41 రోజు పండుగ ఆదివారం గ్రామ పెద్దల అధ్వర ్యంలో గంగమ్మ, సత్యమ్మ, మారెమ్మ బొడ్డురాయి గ్రామ దేవతలకు గ్రామ ప్రజలందరు పూజలుచేసి తమ మొక్కుబడులు చెల్లించుకుంటున్నట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు.

## రైతు ఆత్మహత్య పై విచారణ



**కొత్తపల్లి, జూన్22, ప్రభాతవార్త :** మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో గురువారం జరిగిన రైతు వెంకటరమణ ఆత్మహత్య పై శనివారం గ్రామంలో అధికారులు విచారణ చేపట్టారు. తహసీల్దార్ తిరుపతయ్య, మండల వ్యవసాయ అధికారి మహేష్, ఏఎస్సై బాబ ఫకృద్దీన్‌లు ఆత్మహత్యకు గల కారణాలు, అప్పుల వివరాలు ఆరా తీశారు. విచారణ చేసిన నివేదికను ఉన్నత అధికారులకు సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ మరియు వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.